# పేదలకు ముందుగా అభివృద్ధి,
# సంక్షేమ పథకాలు చేరాలి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- ఖమ్మం కార్పొరేషన్, రఘునాధపాలెం మండలంలో పర్యటించి రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి తుమ్మల



**ఖమ్మం నవభూమి బ్యూరో, మార్చి 29:** ప్రభుత్వం చేపట్టే వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు ముందుగా పేదలకు చేరాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శనివారం మంత్రి, ఖమ్మం కార్పొరేషన్, రఘునాధపాలెం మండలంలో పర్యటించి రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్ శ్రీరాం హిల్స్ లో టి.యు.ఎఫ్.ఐ.డి. సి. నిధులు కోటి రూపాయలతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, రఘునాథ పాలెం మండలం వి.వి. పాలెంలో వివి పాలెం ఎన్.ఎస్.పి. కెనాల్ నుండి ఇల్లందు - వైరా బైపాస్ రోడ్డు వరకు సి.ఆర్.ఆర్. నిధులు 2 కోట్ల 50 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, వివి పాలెం గ్రామం ఎస్.సి. కాలనీ నందు సి.ఆర్.ఆర్.



నిధులు 60 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం ప్రజల ఆశీర్వాదంతో అవకాశం మేరకు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగు తుందని అన్నారు. అభివృద్ధి పనులలో ప్రజల సహకారం అవసరమని, ఐఏఎస్ అధికారి మున్సిపల్ కమీషనర్ గా ఉన్నారని, ఆయనతో మనం మరిన్ని కార్యక్రమాలు చేయించుకోవాలని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలో మంచినీటి సరఫరా పథకానికి మరో 220 కోట్లను ప్రభుత్వం త్వరలోనే మంజూరు చేస్తుందని మంత్రి తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైయినేజి వ్యవస్థ ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదిస్తూ నివేదిక పంపామని అన్నారు. ఖమ్మం నగరం చుట్టు చేపట్టిన





జాతీయ రహదారులు పూర్తి చేసుకుంటే ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని మంత్రి తెలిపారు. అర్హులకు భూ పట్టాలను ఆర్డిఓతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించుకోవాలని అన్నారు. ఎన్టీఆర్ హాయంలో ఎత్తిపోతల పథకం మంజూరు చేయించామని అన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే అభివృద్ధి పనులను మండల అభివృద్ధి కమిటీ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. మొదటి దశలో పేదలను ఎంపిక చేసి ఇండ్లు, ఇంటి పట్టాలు అందించాలని అన్నారు. ప్రతి సంవత్సరం ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, దశల వారీగా అర్హులందరికీ



అందిస్తామని అన్నారు. శ్రీరామ్ హిల్స్ లో నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ మంత్రి ఆదేశాల మేరకు ఖమ్మం నగరంలో ప్రధాన రోడ్ల ప్రక్కన ఫుట్ పాత్ అభివృద్ధి కోసం 10 కోట్ల నిధులు మంజూరు చేశామని, వారం రోజులలో ఈ పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో సింథటిక్ రన్నింగ్ ట్రాక్, ఇండోర్ టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్ స్టేడీయం ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. ఇల్లందు క్రాస్ రోడ్డు సర్కిల్ లో నగరానికి ఆకర్షణీయంగా క్లాక్ టవర్ నిర్మాణానికి ప్రణాళికలు తయారు చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు పారిశుధ్య నిర్వహణ, మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజలు కూడా సకాలంలో ఆస్తి పన్ను చెల్లించి మున్సిపల్ కార్పొరేషన్ కు సహకరించాలని, పారిశుధ్య నిర్వహణలో తమ వంతు పాత్ర పోషించాలని, తడి, పొడి చెత్త వేరువేరుగా



మున్సిపల్ సిబ్బందికి అప్పగించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రానైట్ సబ్సిడీ రూ. 19 కోట్ల విడుదలకు సంబంధించిప్రభుత్వ ఉత్తర్వులు మంత్రి చేతులమీదుగా గ్రానైట్ వ్యాపారులకు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, మార్కెట్ కమిటీ చైర్మన్లు హరినాథ బాబు, యరగర్ల హన్మంతరావు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# నవభూమి
## జిల్లా అనుబంధం
30 మార్చి ,2025 ఆదివారం పేజీలు:9
www.epaper.navabhoomi.in


# జర్నలిస్టుల చిరకాల
# వాంఛ నెరవేరుస్తా

- 10 ఎకరాల 18 గుంటలకు రక్షణ కల్పిస్తా
- ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం
- రిపోర్టర్ల ఐక్యత చూస్తుంటే నా జర్నలిస్టు రోజులు గుర్తుకు వస్తున్నాయి
- దీక్ష శిబిరాన్ని సందర్శించి, దీక్షను విరమిపజేసిన ఎమ్మెల్యే కూనంనేని



**కొత్తగూడెం మార్చి 29 నవభూమి ప్రతినిధి:** జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ఎప్పుడు సిద్ధంగా వుంటానని, వారి చిరకాల వాంఛ ఇంటి స్థలం ఇప్పించేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే కూనంనేని సాంభశివరావు అన్నారు. శనివారం గంగా బిసన్ బస్తీలో గత పది రోజులుగా చేస్తున్న దీక్ష శిబిరాన్ని శనివారం సందర్శించి సంఘీభావం తెలిపారు. ఉద్యమాలకు తాను వ్యతిరేకం కాదు అని, ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని స్పష్టం చేసారు. జర్నలిస్టు చేస్తున్న దీక్ష ఐక్యతను తీసుకు వచ్చిందని , ప్రభుత్వం జర్నలిస్టు లకు ఇవ్వాలని అనుకున్న 10ఎకరాల 18గుంటల భూమికి చుట్టూ ఫెన్సింగ్ వేయించి బోర్డు పెట్టించే పని చేపడతానని, ఆ తర్వాత భూమి జర్నలిస్టు లకు ఎలా పంపిణి చేయాలనే అంశం పై కలెక్టర్ , యూనియన్ లకు అతీతంగా కూర్చొని మాట్లాడి నిర్ణయం తీసుకుందామని చెప్పారు.



అనంతరం జర్నలిస్టులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపచేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులతో మాట్లాడుతూ మీలోని ఐక్యత , ఇలా అందరూ ఒకదగ్గర చేరడం చూస్తుంటే తనకు నా జర్నలిస్టు గా పని చేసిన రోజులు గుర్తుకు వస్తున్నాయని చెప్పి గత స్మృతులను పంచుకున్నారు. ఆ రోజుల్లో ఐదారుగురు మాత్రమే వుండేవాల్లమని సమాజం , ప్రజల సమస్యల పై ఎప్పుడు చర్చించేవారమని తెలిపారు. ఇలాగే ఐక్యత కొనసాగాలని, భవిష్యత్ లో మీ అందరికీ ఇంటి స్థలం ఇచ్చి మీ కోరిక నెరవేర్చుతనని జర్నలిస్టులకు మరోసారి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా, సీనియర్ పాత్రికేయులు జనుమాల రమేష్, నాగాచారి,కల్లోజి శ్రీనివాస్, డీవీ, రవీందర్, రవి, తారక్, వీరు, దుర్గ, తదితరులు పాల్గొన్నారు

# సిఎంఓ సుజాతను ప్రశ్నించిన విజిలెన్స్ అధికారులు

- మెడికల్ బోర్డు అక్రమాలపై విచారణ

**కొత్తగూడెం మార్చి 29 నవభూమి ప్రతినిధి:** అవినీతికి అడ్డాగా మారిన సింగరేణి మెడికల్ బోర్డుపై విజిలెన్స్ అధికారులు కన్నేరు చేశారు. శుక్రవారం రాత్రి సీఎంఓ సుజాతను ప్రశ్నించారు. శనివారం ఉదయం నుండి సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో సోదాలు నిర్వహించి పలు ఫైలు స్వాధీనం చేసుకున్నారు. కూతురు భర్త ఆమె సెల్ఫోన్లు కూడా స్వాధీనం చేసుకున్నట్టు తెలుస్తుంది. లోతైన విచారణ చేపట్టారు. శనివారం సైతం కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ లో ఆమెని విజిలెన్స్ అధికారులు ప్రశ్నించారు. ఇటీవల జరిగిన మెడికల్ బోర్డు తప్పులు తడకగా జరిగిందని, అవినీతికి పైరవీలకు అడ్డాగా మారి అర్హత లేని వారికి అన్ఫిట్ ఇచ్చారనే ఫిర్యాదులతో




విజిలెన్స్ అధికారులు రంగంలోకి దిగారు. మెడికల్ బోర్డు దందా కొనసాగుతుంది. ప్రతి మెడికల్ బోర్డులోనూ అర్హులు కాకున్నా అనర్హులు అన్ఫిట్ సాధిస్తూ ఉద్యోగాలు పొందుతున్నారని, కోట్ల రూపాయల చేతులు మారుతున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. చీఫ్ మెడికల్ ఆఫీసర్ సుజాతను విజిలెన్స్ అధికారులు అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తుంది. కాగా ఈనెల ఆఖరిలో సీఎంవో

# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఏన్కూరు, నవభూమి, మార్చి 29:** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల కేంద్రమైన ఏన్కూరు లో శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రధాన సెంటర్లో పార్టీ మండల అధ్యక్షుడు కొనకంచి రామకృష్ణ కార్యకర్తలతో కలిసి తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేశారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారకరామారావు విగ్రహానికి తెలుగుదేశం మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ ఆర్ఎం వరలక్ష్మీ, మాజీ జెడ్పిటిసి కోపేల శ్యామల పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కొనకంచి రామకృష్ణ మాట్లాడుతూ టిడిపి పార్టీ ఆధ్వర్యంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో విజన్ 20 20 పేరుతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి పార్టీ ఆధ్వర్యంలో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్ఎం రామయ్య, తోట రాధాకృష్ణ, గాదె శేషయ్య, సాయిలు నాగయ్య, వేణు, జాస్తి జనార్ధన్ కోపేల రామారావు, మాదినేని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ముత్యాల విశ్వనాథం ఏకగ్రీవ ఎన్నిక,రాష్ట్ర కమిటీలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు పెద్దపీట



**పాల్వంచ టౌన్ మార్చి 29 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ముత్యాల విశ్వనాథం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నెల 24 నుండి 27 వరకు నిజామాబాద్ జిల్లాలో జరిగిన రాష్ట్ర మహాసభలలో ఈ ఎన్నిక జరిగినట్లు రైతు సంఘం పాల్వంచ అధ్యక్ష కార్యదర్శులు కొంగర అప్పారావు, బానోత్ రంజిత్ శనివారం తెలిపారు. ముత్యాల విశ్వనాథం తో పాటు రాష్ట్ర సహాయ కార్యదర్శి గా చంద్ర నరేంద్ర కుమార్, రాష్ట్ర సమితి సభ్యులుగా కుమారి హనుమంతరావు, నరాటి రమేష్, వైఎస్ గిరి, వాడే లక్ష్మి ఎన్నుకున్నారు. ఎన్నికైన సందర్భంగా వారు హర్షంవ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జరపల మోహన్, బాదే చెన్నయ్య, ఎడవల్లి క్రిష్ణ, భీమా నాయక్, ఆడెపు పెద్ద వెంకట్రామయ్య, ఆంగోత్ బాలాజీ, ఈసం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ఎండిన వరి పంటను ప్రభుత్వ అధికారి కలిసి పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, ధర్గేష్

**పీపనగండ్ల మార్చి 30 నవభూమి-** రోజు రోజుకు పెరుగుతున్న ఎండల తీవ్రతకు బావులు, బోరు బావుల్లో భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. ఆరుగాలం శ్రమించి, లక్షల్లో పెట్టుబడి పెట్టి పండించిన పంట చివరి దశకు చేరుకుంటున్న దశలో పంటకు సరిపడా నీరు లేక చేతికి వచ్చిన పంటలు ఎండిపోవడం చాలా బాధాకరం. పీపనగండ్ల మండల గోవర్ధనగిరి గ్రామంలో రైతులు యాసంగిలో తమ సొంత వ్యవసాయ బావులు, బోరు బావులు, జూరాల ఎడమ కాలువ నీటిని ఆధారంగా చేసుకుని గుంటి కర్నాకర్ ఆరు ఎకరాలు, గుంటి బాలరాజు ఒక ఎకరం, గుంటి నరసింహ ఒక ఎకరం, గట్టు సురేష్ నాలుగు ఎకరాలు, గట్టు బేబీ రెండు ఎకరాల్లో వరి సాగు చేశారు.

# ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలి

- పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి
- టియస్ యుటిఎఫ్




**పాల్వంచ టౌన్ మార్చి 29 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యారంగాన్ని బలోపేతం చేయుటకోసం బడ్జెట్లో 15 శాతం నిధులు కేటాయించాలని, ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించాలని టియస్‌యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి డిమాండ్ చేశారు. శనివారం పాల్వంచలో టిఎస్ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా చావ రవి మాట్లాడుతూ విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో కనీసం 15 శాతం కేటాయించాలని, క్రమంగా దీనిని 20 శాతం కు పెంచాలని, వచ్చే విద్యా సంవత్సరం నుంచే ప్రాథమిక పాఠశాలల బలోపేతం కోసం ప్రత్యేక కేంద్రీకరణ జరగాలని, పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలన్నారు. పాఠశాలల పర్యవేక్షణ వ్యవస్థను పటిష్టంగా చేయాలని, వేసవి సెలవుల్లో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.
అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. బకాయి పడిన ఐదు వాయిదాల డిఏ ను వెంటనే విడుదల చేయాలని, పిఆర్సీ నివేదిక తెప్పించుకుని సంఘాలతో చర్చించి అమలు చేయాలని, ఉద్యోగులు, జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణ పథకం సక్రమంగా అమలు చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి ఎంప్లాయీస్ జెఏసి ఆధ్వర్యంలో పోరాటానికి సిద్ధం కావాలని ఉపాధ్యాయులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి. రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి యం. వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి షేక్ పాషా, మండల అధ్యక్షుడు ఎ.విజయభాస్కర్, సీనియర్ నాయకులు బి. జానకి రాములు, ఎ. నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

- వేడుకల్లో పాల్గొన్న నియోజకవర్గం కన్వీనర్ కాపా కృష్ణమోహన్





**పాల్వంచ మార్చి 29 నవభూమి ప్రతినిధి:** తెలుగు దేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పాల్వంచ లో దేశం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాలకు ఘనంగా నివాళులర్పించారు. పట్టణ తెలుగు దేశం పార్టీ నాయకుడు కళ్యాణం లక్ష్మీపతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం నియోజకవర్గం కన్వీనర్ కాపా కృష్ణమోహన్ ముఖ్య అతిథిగా పాల్గొని, అన్నగారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ ని స్థాపించి, ప్రజల వద్దకు వెళ్లి ప్రజా సంక్షేమం కోసం పాటుపడి కేవలం తొమ్మిది నెలల కాలం లోనే రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిని అధిరోహించిన ఘనత ఎన్ టిఆర్ కె దక్కుతుందన్నారు. రాష్ట్రం లోని పేదవాడి కోసం కూడు, గుడ్డ, నీడ అనే నినాదం తో సంక్షేమ పథకాలు ప్రారంభించి, రెండు రూపాయలకే కిలో బియ్యం పేదవాడికి అందించిన ఘనత కూడ ఎన్ టిఆర్ కె దక్కుతుందన్నారు. అంతే కాకుండా జనతా వస్త్రాలు, గృహ నిర్మాణాలు చేపట్టి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఎన్నో విధాలుగా వారి కుటుంబాలలో సంతోషాన్ని పేదరికం నుండి విముక్తి చేసిన మహా నాయకుడు అన్న నందమూరి తారకరామారావు అన్నారు. అనతి కాలంలోనే ఎంతోమందికి రాజకీయ ఓనమాలు నేర్పి, బడుగు బలహీన వర్గాల వారికి చట్ట సభల్లో ప్రాధాన్యత కల్పించి, రాజకీయ చైతన్యం నైపుణ్యానికి ప్రాధాన్యత కల్పించారన్నారు. నేడు వారి అడుగు జాడల్లోనే తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే కాక, ఆంధ్రప్రదేశ్ లో నాలుగో సారి ముఖ్యమంత్రిగా ప్రజల, మహిళల అభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు. తన జీవితాన్ని పేద, బడుగు బలహీన వర్గాలు, అనేక సామాజిక వర్గాలకు నీతికి నిజాయితీకి నిబద్ధతికి నిలువెత్తు నిదర్శనంగా పరిపాలన కొనసాగిస్తూ, దేశ, విదేశాలలో అత్యుత్తమ స్థానాన్ని దక్కించుకున్న చంద్రన్న తెలుగుదేశం పార్టీని కార్యకర్తలను నాయకులను కంటికి రెప్పలాకాపాడు కుంటూ, వారికి విద్య, వైద్య, ఉపాధి ఎన్నో రకాలుగా కల్పిస్తూ, తెలుగుదేశం పార్టీని ప్రజలకు మెరుగైన సేవలందిస్తున్న చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు వల్లమూడి పూర్ణచంద్రరావు, కత్తి శీను, కనగాల చిన్న అనంతరాములు, మండల పార్టీ నాయకుడు వై ఆర్ అప్పారావు, ట్రేడ్ యూనియన్ నాయకుడు కట్టా శ్రీధర్, బీసీ నాయకులు పగిడిలా వెంకటేశ్వరరావు, వి వి రత్నాకర్, ఎస్టీ నాయకులు బాల్ సింగ్, బానోతు రాంబాబు, మేదరమెట్ల నారాయణరావు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, మహిళలు పాల్గొని పార్టీ పుట్టినరోజు సందర్భంగా మిఠాయిలు పంచి, పోస్ట్ ఆఫీస్ సెంటర్, నవభారత్ సెంటర్ లలో ఆవిర్భావ కార్యక్రమాలు నిర్వహించారు

# మహేష్ కుటుంబానికి ఎస్టీ కమిషన్ ఆర్థిక సహాయం



**గార్ల, నవభూమి, మార్చి 29:** గార్ల మండలం సీతంపేట గ్రామంలో గత ఆరు నెలల క్రితం హత్య కు గురైన గుమ్మడి మహేష్ కుటుంబానికి జాతీయ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమీషన్ నష్ట పరిహారం అందించేందుకు ఉత్తర్వులు జారీచేసింది. ఈమేరకు శనివారం జాతీయ కమిషన్ విడుదల చేసిన ఉత్తర్వుల ప్రతులను బిజెపి మహిళా మోర్చా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు గుండె బోయిన నాగమణి విడుదల చేశారు. సీతంపేట గ్రామంలో నిద్రిస్తున్న మహేష్ ను అదే గ్రామానికి చెందిన గంధసిరి మంజుల, గంధసిరి కృష్ణ, మరి కొందరు కలిసి హత్య చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇదే సమయంలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ నాయక్ సీతంపేట గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించే విధంగా చర్యలు చేపట్టుతామని హామీనిచ్చిన మేరకు నాలుగు లక్షల 12 వేల 500 రూపాయలను నష్ట పరిహారం మంజూరు చేస్తూ ఎస్టీ కమిషన్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆమె వివరించారు. కమీషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్, కమీషన్ డైరెక్టర్ శ్రీ కళ్యాణ్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ లకు నాగమణి కృతజ్ఞతలు తెలిపారు.

# నేటి నుండి శ్రీవిశ్వావసు నామ సంవత్సర ప్రారంభం

## ఉగాది పర్వదిన షడ్రుచుల సమ్మేళనం

**ఖమ్మం, నవభూమి మార్చి 29:** తెలుగు సంవత్సరాది ఉగాది. జీవన రాగాన్ని ఆలపించే కోయిల గానాలూ, మమతల పరిమళాలు పంచే ప్రసవాలతో ఆహ్లాద వాతావరణం. కష్టాల వడగాడ్పులకు చలించక చైత్రంలో తరువుల్లా స్థిరంగా నిలవడమే లక్ష్యం. ఒక్కోసారి ఆశల ఆకులు రాలినా మళ్లీ చిగురు తొడుగుతుందనే ధీమా, నవ జీవితానికదే నాంది, మరెన్నో ఉగాదులకు పునాది.

**ఉగాది నాడు ఏం చెయ్యాలి?**

ఉగాది అంటే ముందుగా గుర్తొచ్చేది ఉగాది పచ్చడి. షడ్రుచుల సమ్మేళనమైన ఆ ప్రసాదం సేవించడం తోపాటు ఆచరించాల్సిన శాస్త్రోక్త విధులున్నాయి. నూతన సంవత్సర ఆరంభాన్ని సూచిస్తూ ఉగాది ఎ ఆసన్నమయ్యే వేళ భగవత్ కీర్తనలు పాడుకుంటూ కాలక్షేపం చెయ్యాలి. ద్వారాలను తోరణాలతో అలంకరించాలి. తీపి, పులుపు, కారం, చేదు, ఉప్పు, వగరు కలగలసిన పచ్చడిని ఆస్వాదించాలి. ఇందులో ఉపయోగించే పదార్థాలన్నీ ఆరోగ్యదాయకమే. ముఖ్యంగా వేపపూత శరీరంలో చేరిన క్రిములను నశింపచేస్తుందని ఆయుర్వేదం చెబుతోంది. జీవితంలో ఎదురయ్యే కష్ట సుఖాలను సమానంగా స్వీకరించాలనేందుకు ప్రతీకగా షడ్రుచులతో మిశ్రితమైన ఉగాది పచ్చడి సేవిస్తారు. ఎలాంటి అనుభవం ఎదురైనా స్థిరచిత్తంతో ఎదుర్కోవాలనే హితబోధ ఇందులో ఉంది. దాన్ని ఆరగించేముందు.

**శతాయుర్వజ్రదేహాయ సర్వసంపత్కరాయచ**

**సర్వారిష్ట వినాశాయ నింబకం దళ భక్షణం** అనే శ్లోకం పఠించాలి.

**పంచాంగ శ్రవణం ఎందుకు?**

మనం ఏం చేసినా సత్ఫలితాలను ఆశిస్తాం. అందుకే పంచాంగ శ్రవణానికి ప్రయోజనాలను కల్పించారు. మహర్షులు. తిథుల శ్రవణ ఫలితంగా సంపదలు, వార శ్రవణంతో దీర్ఘాయుష్షు, నక్షత్రం గురించి తెలుసుకోవడం వల్ల పాపహరణం, యోగ శ్రవణమూలంగా రోగ నివారణ, కరణ శ్రవణ ఫలంగా కార్యసిద్ధి ప్రాప్తిస్తాయన్నారు. కనుకనే ఉగాదినాడు పంచాంగ శ్రవణంతో తరిస్తారు.రాబోయే సంవత్సరంలో ఎలాంటి మంచి చెడులు జరగబోతున్నాయో తెలుసుకునేందుకు ఉగాదినాడు పంచాంగ శ్రవణం చేయడం పరిపాటి. పంచాంగమంటే తిథి వార నక్షత్ర యోగ కరణాలనే ఐదింటి కలయిక. బ్రహ్మదేవుడి ఐదు ముఖాల్లో తూర్పు ముఖం నుంచి తిథి, దక్షిణ ముఖం నుంచి వారం, పశ్చిమ ముఖం నుంచి నక్షత్రం, ఉత్తర ముఖం నుంచి యోగం, ఊర్ధ్వముఖం నుంచి కరణం అనీ తరిస్తారు.

**సేకరణ: ఆమంచి సురేష్ శర్మ**

# మేడే సందర్భంగా అందించే పురస్కారాల కొరకు నామినేషన్ ఫారాలను సమర్పించాలి

## ఉప కార్మిక కమిషనర్ విజయభాస్కర్ రెడ్డి

## ఏప్రిల్ 10లోగా నామినేషన్ ఫారాలను సమర్పించాలి

**ఖమ్మంనగరం, నవభూమి, మార్చి 29:** మే డే సందర్భంగా అందించే శ్రమ శక్తి, పారిశ్రామిక ఉత్తమ యాజమాన్య పురస్కారాల కొరకు ఏప్రిల్ 10 వ తేదీలోగా నామినేషన్ ఫారాలను సమర్పించాలని ఉప కార్మిక కమిషనర్ కే. విజయభాస్కర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్మికుల కృషిని గౌరవించడం, సుహృద్భావ పారిశ్రామిక సంబంధాలను ప్రోత్సహించడం కోసం కార్మిక శాఖ ద్వారా ప్రతి సంవత్సరం రాష్ట్ర స్థాయిలో నిర్వహించే మే డే ఉత్సవం ఈ ఏడాది కూడా 2025 మే 1వ తేదీన ఘనంగా నిర్వహిస్తున్నట్లు, ఈ సందర్భంగా కార్మికుల సంక్షేమం కోసం విశిష్ట సేవలు అందించిన కార్మికులు, ట్రేడ్ యూనియన్ నాయకులకు ప్రతిష్టాత్మక శ్రమ శక్తి పురస్కారాలు ప్రదానం చేయబడతాయని, ట్రేడ్ యూనియన్లతో, కార్మికులతో సఖ్యతను పరిరక్షించి, రాష్ట్ర ప్రగతికి విశేషంగా సహకరించిన చిన్న, మధ్య, పెద్ద తరహా పారిశ్రామిక యాజమాన్యాలకు ఉత్తమ యాజమాన్య పురస్కారాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలోని ట్రేడ్ యూనియన్ నాయకులు, కార్మికులు, యాజమాన్యాలు ఖమ్మం ఉప కార్మిక కమీషనర్ కార్యాలయం నుండి నామినేషన్ ఫారాలు పొంది, సంబంధిత పత్రాలతో కలిపి ఏప్రిల్ 10వ తేదీ లోపు తిరిగి సమర్పించాలని, నామినేషన్ ప్రక్రియ, ఇతర వివరాల కోసం ఖమ్మం ఉప కార్మిక కమిషనర్ కార్యాలయంలో సంప్రదించాలని ఉప కార్మిక కమిషనర్ ఆ ప్రకటనలో తెలిపారు

# తెలంగాణలో ఎన్నిక ఏదైనా బిజెపిదే గెలుపు

- రాష్ట్ర ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారు
- జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు






**ఎర్రుపాలెం, నవభూమి,మార్చి 29 :** దేశంలో జెమిలి ఎన్నికలు జరగాలన్నదే బిజెపి పార్టీ అభిమతమని ఎన్నిక ఏదైనా బిజెపిదే గెలుపు అని జిల్లా బిజెపి నెల్లూరు కోటేశ్వరరావు అన్నారు.నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన కోటేశ్వరరావు మండల పరిధిలోని జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎర్రుపాలెంలో మండలపార్టీ అధ్యక్షుడు నూతక్కి నరసింహారావు ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో జమిలిఎన్నికలపై చర్చ నడుస్తుందని బిజెపిదీనిపై అవగా హన కలిగిఉందని తెలిపారు.జెమిలి ఎన్నికల విధివిధానాలను కార్యకర్తలకు, నాయకులకు వివరించారు.ఎన్నికల్లో ప్రజాధనాన్ని విచ్చలవిడిగా ఖర్చుచేసి నాయకులు గెలుపు పొందు తున్నారని విమర్శించారు.అసెంబ్లీ పార్లమెంటుకు ఎన్నికలు ఒకేసారి జరిగితే ప్రభుత్వాలకు ఖర్చు తగ్గుతుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు బిజెపి పాలన కొరకు ఎదురు చూస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రావడా నికి ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కానీ,తెలంగాణ రాష్ట్రంలో కానీ ఇప్పటి వరకు ఏ ముఖ్య మంత్రి పై ఇంత వ్యతిరేకతలేదని రేవంత్ ప్రభుత్వంపై ప్రజావ్యతిరేకత ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేతకాని హామీలు ఇచ్చి అమలు చేయలేదని వారి హామీలపై బిజెపి ప్రజాపోరాటం చేస్తుందన్నారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతఅనిగుర్తు చేశారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు లేక పోవడం తో ప్రజాపాలన కుంటుపడిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం వేరే పనులకు దారి మళ్ళిస్తుందని అన్నారు.పాలన చేతకాకపోతే ఎవరి దగ్గరైనా సలహాలు తీసుకోవాలని అన్నారు.రాష్ట్రంలో బిజెపి అందిస్తున్న పథకాలనుబిజెపి నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకొనిపోయి వారి కి వివరించాలన్నారు.ఎన్నికఏదైనా బిజెపి గెలుపు ఖాయం అన్నారు.ఒకే దేశం ఒకే ఎన్నిక అనేదిధంగా బీజేపీ నేతలు నిత్యం కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రేవంత్ రెడ్డికి ఆర్థిక వ్యవస్థపైపట్టు లేదని, ప్రజలుతీవ్రవ్యతిరేకంగాఉన్నారని,రేవంత్ ఇచ్చిన హామీలుఅమలు చేయడం లేదని ,గ్రామాల్లో మౌళిక వసతులు లేవు అని అన్నారు.కేంద్రప్రభుత్వంనిధులుమంజూరు చేయడం లేదని,అందుకే ప్రభుత్వం పథకాలు అమలు చేయడం లేదని రేవంత్ రెడ్డి అనటం సిగ్గుచేటు అని అన్నారు.గ్రామాల్లో పారిశుధ్యం పడకేసి నది,ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని రానున్న కాలం బిజెపి దేనిని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పుప్పాల బోల్లయ్య,దేవరకొండ కోటేశ్వరరావు,బాపట్ల రమేష్,సుమంత్, గంపచాటి అంజయ్య,మాడుగుల వెంకట కృష్ణయ్య,సిలువేరు సాంబశివరావు,ముద్ర గాని మాధవ,రవీందర్,గద్దం శ్రీనివాస చౌదరి,తుమ్మిడి శ్రీనివాసరావు,నర్సిరెడ్డి, గరికపాటి పురుషోత్తం కన్నా రామకృష్ణ, లక్కిరెడ్డి కృష్ణారెడ్డి,ప్రేమ్ కుమార్ తదితర మండల జిల్లా నాయకులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు

# సీతారామ ప్రాజెక్ట్ రీడిజైన్‌పై విచారణ జరిపాలి

**గార్ల, నవభూమి, మార్చి 29:** సీతారామ ప్రాజెక్టు రీడిజైన్ లో జరిగిన భారీ అవినీతి, అక్రమాలపై న్యాయ విచారణ జరిపించి, సీతారామ ప్రాజెక్టు ద్వారా ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజక వర్గాలకు సాగు, తాగునీరు ఇవ్వాలని తెలంగాణ విద్యావంతుల వేదిక రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ రాజకీయ పక్షాల నాయకులు డిమాండ్ చేశారు.శనివారం గార్ల అంబేద్కర్ భవన్ లో తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీల నాయకులు మాట్లాడుతూ 2016లో రోళ్ళపాడులో శంకుస్థాపన చేసిన సీతారామ ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో ప్రతిపాదిత ప్రాజెక్టు నమూనా మొత్తాన్ని మార్చేసి ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గ ప్రాంతాలకు తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉండి ప్రస్తుత ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగుతున్న ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీతారామ ప్రాజెక్టు ప్రతిపాదిత నమూనాను మార్చేసి రీడిజన్ పేరుతో సీతారామ ప్రాజెక్టు ద్వారా వస్తున్న గోదావరి జలాలను నాగార్జునసాగర్ ఆయకట్టుగా ఉన్నటువంటి పాలేరు, ఖమ్మం, వైరా, కల్లూరు, సత్తుపల్లి ప్రాంతాలకు తరలించకపోవడం అన్యాయమన్నారు. 2016లో శంకుస్థాపన చేసిన రోళ్ళపాడు ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టి ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల ప్రజలకు త్రాగు సాగునీరు అందించాలని లేని పక్షంలో అన్ని రాజకీయ పార్టీలతో ప్రజాసంఘాలు,కుల సంఘాలు, రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కట్టే బోయిన శ్రీనివాస్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కందుకనూరి శ్రీనివాస్, టిఆర్ఎస్ గార్ల మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, బహుజన సాహిత్య వేదిక జిల్లా అధ్యక్షుడు వజ్రం నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుండా వెంకటరెడ్డి, తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకుడు గిన్నారపు మురళి, న్యూడెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి గుగులోతు సక్రు, సిపిఎం మండల కార్యదర్శి అలువాల సత్యవతి, టిడిపి మండల నాయకుడు కత్తి సత్యం, రంగరాజు శివాజీ, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు అలువాల రామకృష్ణ, రాంపురం మాజీ సర్పంచ్ భానోత్ రవి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దూడపంగు శ్రీనివాస్, కళాకారులు ఇమ్మడి వెంకన్న, ఎస్ నాగరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు దేశపాక మురళి తదితరులు పాల్గొన్నారు.

# సేవాసమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం

**ఎర్రుపాలెం, నవభూమి, మార్చి 29:** జమలాపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో శనివారం ఆలయానికి వచ్చిన భక్తులకు హైదరాబాద్ వాస్తవ్యులు వెన్న కిరణ్ తేజ్-వాత్సల్య దంపతుల వితరణతో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వ హించారు.శ్రీ వేంకటేశ్వర అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి శనివారం దాతల సహకారంతో అన్నదానం నిర్వహిస్తు న్నట్లు సేవాసమితి కార్యదర్శి



నారాయణ రెడ్డి తెలిపారు. అన్నదానం చేయదల చిన వారు సేవా సమితికి తెలిపినట్లైతే వారి పేరు మీద అన్నదానం చేయడం జరుగు తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు బొబ్బాకృష్ణ ప్రసాద్, ఉపాధ్యక్షులు ఈశ్వరచంద్ర విద్యా సాగర్, ఉపాధ్యక్షురాలు గిరిజలక్ష్మి, సహాయ కార్యదర్శి చింత కిషోర్, కోశాధికారి వీర మాచినేని వెంకటకృష్ణ, మాజీఈవో అల్లూరి విష్ణుమూర్తి, గొల్లపూడి వెంకటేశ్వర రావు, చొప్పవరపు శ్రీనివాసరావు, కాకుమాను లీలాకృష్ణ, సేవాసమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు

## గార్లలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**గార్ల, నవభూమి, మార్చి 29:** తెలుగు దేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు శనివారం గార్ల లో ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వై. క్రిష్ణా రెడ్డి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం పోలీస్ స్టేషన్ ఎదురుగా ప్రతిష్టించిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు పిడమర్తి రమేష్, నాయకులు కత్తి సత్యం, శివాజీ, రాం జీ, దశరథ్, మాధవి, ఖాసీం బీ, యాకుబ్, తదితరులు పాల్గొన్నారు

## విలేకరి కుటుంబానికి ఆర్థిక సహాయం



**గార్ల, నవభూమి, మార్చి 29:** గుండె పోటుతో మృతి చెందిన గార్ల మండల సీనియర్ విలేకరి షేక్ యాకుబ్ మియా కుటుంబానికి గార్ల మండలంలోని పలు రాజకీయ పక్షాల నాయకులు, వ్యాపార వేత్తలు, స్వచ్ఛంద సంస్థలు, గార్ల పోలీస్ శాఖ, టీయుడబ్ల్యూజె ( ఐజెయు) సభ్యులు ఆర్థిక సహాయం అందించారు. శనివారం యాకుబ్ మియా పార్థివదేహానికి నివాళులర్పించిన అనంతరం గార్ల మండలానికి విలేకరిగా సామాజిక స్పృహతో అందించిన సేవలను మననం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఐజెయు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు చింతనూరి శ్రీనివాస్ చేతుల మీదుగా ఆరు వేల రూపాయలను యాకుబ్ మియా భార్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పక్షాల నాయకులతో పాటు ఐజెయు మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ బుడాన్, సహాయ కార్యదర్శి రావుల ప్రశాంత్, కోశాధికారి గండి సీతారాం, మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు నేలం శ్రీనివాస్, రూపన్ శంకర్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## చెత్త నరకడం కంటే మనుషులను చంపినంత పని అని సుప్రీం తీర్పు

**చేగుంట మార్చు 30 నవభూమి–** సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు. చెట్లను నరకడం అంటే. మనుషులను చంపినంత పని అని తీర్పు ఇవ్వడం జరిగింది. దీనిపై స్పందించిన ఎమ్మార్పీఎస్ చేగుంట మండల అధ్యక్షులు కొలుపుల రామస్వామి మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు చెట్ల విషయంలో మనిషిని చంపినంత పని అని తీర్పు ఇవ్వడం మంచి విషయమే కానీ ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయి ప్రభుత్వంలో ఉన్నంత అధికారులు జోస్యం చూస్తున్నారా రోడ్డు అంచుకు కరెంటు స్తంభాలు వేయడం ఆ స్తంభాల వైర్ల కింద చెట్లు నాటడం ఆ చెట్లను నరకడం ఇది ప్రతి సంవత్సరం జరుగుతూనే ఉంది మరి ఇది ప్రభుత్వ ఉన్నంత అధికారులకు తెలియని తనమా తెలిసిన తనమా ప్రజా దానాన్ని వృధా ఖర్చు పెట్టడంతో పాటు చెట్లను నరకడం జరుగుతూనే ఉంది ప్రభుత్వ ఉన్నంత అధికారులకు నేను ఇచ్చే సలహా ఒకటి రోడ్డుకు అంచున కరెంటు స్తంభాలు వేరే ఏ విధమైన స్తంభాలైనా నాటకూడదు రోడ్డు అంచు నుండి దాదాపు 50 అడుగుల అవతల స్తంభాలను నాటాలి అప్పుడు రోడ్డుకు ఇరువైపులా చెట్లు నాటిన ఎలాంటి ప్రమాదం ఉండదు నరకడం జరగదు కావున ప్రభుత్వం ఏ విధంగా అధికారులు స్పందిస్తారో నాకు తెలియదు కానీ నేను చెప్పే సలహా పాటిస్తే చెట్లకు కరెంటు స్తంభాలకు ఎలాంటి ప్రమాదం జరగదు అని ఉన్నంత అధికారులను కోరుతు డిమాండ్ చేస్తున్నాను

# ఉగాది పర్వదినాన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- జాతీయ రహదారుల నిర్మాణంతో ఖమ్మం నగరానికి రింగ్ రోడ్ ఏర్పాటు
- భద్రాద్రి ఆలయ అభివృద్ధికి భూసేకరణ నిమిత్తం రూ.34 కోట్ల నిధులు మంజూరు
- ఉగాది నుంచి సన్న బియ్యం సరఫరా
- ఖమ్మం జిల్లాలో వివిధ అభివృద్ధి పనులపై మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి తుమ్మల



**ఖమ్మం నవభూమి బ్యూరో, మార్చి 29:** ఉగాది పర్వదినం నాడు ఖమ్మం జిల్లాలో నూతన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి మీడియా సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం ప్రజలకు, పాత్రికేయులకు, రైతాంగ సోదరులకు తెలుగు నూతన నామ సంవత్సర ఉగాది పర్వదినం శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఖమ్మం జిల్లా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని అన్నారు. ఖమ్మం జిల్లా ప్రధాన ప్రాజెక్టు సీతారామ ఎత్తిపోతల పథకం క్రింద 600 కోట్లు ఖర్చు చేసి నిర్మాణాలు పూర్తి చేసి 101 కిమి కాల్వలో నీరు తీసుకొని వచ్చామని, ఆరు నెలల వ్యవధి కాలంలో 1500 క్యూసెక్కుల పరిమాణంతో రాజీవ్ కెనాల్ 9 కిలోమీటర్ల మేరకు పూర్తి చేసి సాగర్ కాల్వకు లింక్ చేసి, మొన్న సాగునీరు ఇబ్బందులు వచ్చినప్పుడు వైరా, తల్లాడ, పెనుబల్లి వెంసూర్ మండలాలతో పాటు ఎగువన పినపాక, కొత్తగూడెం, అశ్వరావుపేట నియోజకవర్గాల్లోని పంటలు కూడా కాపాడుకోవడం జరిగిందని అన్నారు. కాల్వల నిర్మాణ పనుల సవరణ అంచనాలకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారని, దీని ద్వారా పినపాక, కొత్తగూడెం, అశ్వారావుపేట, వైరా నియోజకవర్గాల్లో సుమారు లక్షా 20 వేల ఎకరాలు, సాగర్ క్రింద లక్షా 20 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, సత్తుపల్లి నియోజకవర్గంలో సుమారు 80 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. భద్రాద్రి దేవాలయ అభివృద్ధికి టెంపుల్ చుట్టూ భూ సేకరణ చేయాల్సిన అవసరం ఉందని, ఆగమ శాస్త్రం ప్రకారం పండితులు చెప్పినట్లు అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. సీఎం మొదటి దశ క్రింద భూసేకరణకు 34 కోట్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో గతంలో నడిచే మైన్స్ కాలేజి ని ఇంజనీరింగ్ కళాశాలగా మార్చామని, జియోలజి సంబంధించి విశ్వ విద్యాలయం ఏర్పాటు చేయాలని కోరగా, సీఎం నిపుణులతో చర్చించి కొత్తగూడెంలో ఎర్త్ సైన్స్ విశ్వ విద్యాలయం ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం జిల్లా ప్రజలకు, రాష్ట్ర, దేశ ప్రజలకు ఉపయోగపడుతుందని, దానికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు రానున్నాయని అన్నారు. కొత్తగూడెం విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని అన్నారు. పాండురంగాపురం నుంచి



విష్ణుపురం రైల్వే లైన్ మంజూరు కావడం జరిగిందని, ఇందులో భాగంగా పాండురంగాపురం నుంచి సారపాక వరకు రైల్వే లైన్ వేస్తే భద్రాచలంకు రైల్వే కనెక్టివిటి వస్తుందని అన్నారు.

అమరావతి– భద్రాచలం జాతీయ రహదారి పనులు పూర్తి చేసుకున్నామని,హైదరాబాద్ – ఇల్లెందు – భద్రాచలం జాతీయ రహదారి పనులు వేగంగా జరుగుతున్నాయని, భద్రాచలం–ఏటూరు నాగారం మీదుగా మహారాష్ట్రకు కూడా జాతీయ రహదారి వచ్చేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఆగస్టు 15 నాటికి ఖమ్మం నుంచి రాజమహేంద్రవరం జాతీయ రహదారి పనులు పూర్తి అవుతాయని అన్నారు. ఖమ్మం జిల్లాలో అన్ని నియోజక వర్గాలను కవర్ చేస్తూ జాతీయ రహదారి నిర్మాణాలకు ప్రణాళికలు చేశామని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం పూర్తయితే ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డుగా ఉపయోగపడుతుందని, ట్రాఫిక్ సమస్యలు తగ్గిపోతాయని అన్నారు. ఉగాది పర్వదినాన ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ శంకుస్థాపన ఉంటుందని అన్నారు. రైతులు నిర్భయంగా ఆయిల్ పామ్ సాగు చేయవచ్చని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలు 3 సంవత్సరాలలో ప్రారంభించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. పేదలకు ఉపయోగపడే విధంగా సన్న బియ్యం ఉగాది నుండి ఇవ్వాలని నిర్ణయించా మన్నారు. గ్రానైట్ పరిశ్రమ మీద ఆధారపడే యువకులకు లాభం చేకూర్చేలా నిబంధనలు, మార్గదర్శకాలు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పాత నేలకొండపల్లి రోడ్డుకు కేంద్ర ప్రభుత్వం నుంచి 20 కోట్ల మంజూరు జరిగిందని అన్నారు. సన్నబియ్యం ధాన్యానికి బోనస్ డబ్బులు ప్రభుత్వం విడుదల చేసిందని, ఎక్కడైనా గ్యాప్ ఉండి రైతులకు రాకపోతే కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారులు పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. మార్చి నెలాఖరు నాటికి రైతు భరోసా నిధులు జమ చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డిఓ నరసింహారావు, నేషనల్ హై వే మేనేజర్ దివ్య, జిల్లా వ్యవసాయ శాఖాధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కులమతాల కతీతంగా స్నేహభావంతో మెలగాలి

### రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల



**పాల్వంచ మార్చి 29 నవభూమి ప్రతినిధి:** హిందూ, ముస్లిం, క్రైస్తవ సోదరులందరూ కులమతలకతీతంగా స్నేహభావంతో మెలగాలని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం పాత పాల్వంచ లోని కొత్వాల స్వగృహంలో మజీద్-ఎ-మొహ్మదీయ మజీద్ కమిటీ నాయకులు కలిసి కొత్వాల ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మత సామరస్యాన్ని పాటిస్తూ, ప్రతి ఒక్కరూ ఐక్యతతో జీవనం సాగించాలన్నారు. మానవత్వంతో మెలుగుతూ, తోటి వారికి సహాయ పడినప్పుడే భగవంతుని సాక్ష్యాత్కారం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాత పాల్వంచ మజీద్ కమిటీ సభ్యులు షేక్ జానిమియా, షేక్ ఖాజామియా, ఎండీ ఇమామ్, షేక్ రహీమ్, షేక్ గుంషావలి, షేక్ యాకుబ్, షేక్ బాబుమియా, షేక్ ఖాజా, షేక్ కరీం, ఎండీ ఖయ్యుమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన అసిస్టెంట్ కలెక్టర్



**జూలురుపాడు,మార్చి 29 (నవభూమి ప్రతినిధి)** మండల పరిధిలోని పడమట నరసాపురం గ్రామపంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శనివారం జిల్లా సహాయ కలెక్టర్ (డి ఆర్ డి ఏ) విద్యా చందన పరిశీలించారు.రైతులు నిర్మిస్తున్న క్యాటిల్ షెడ్,అజోల్ల పిట్స్,కంపోస్ట్ పిట్ పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కరుణాకర్ రెడ్డి,ఉపాధి హామీ సహయ ప్రాజెక్ట్ అధికారి రవి కుమార్,రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కూనంనేనికీ టియు డబ్ల్యూజేఐజేయు జర్నలిస్టుల కృతజ్ఞతలు



**కొత్తగూడెం మార్చి 29 నవభూమి ప్రతినిధి:** అసెంబ్లీలో ప్రత్యేకంగా జర్నలిస్టుల కోసం మాట్లాడుతూ జర్నలిస్టులకు న్యాయం చేసే విధంగా వారికి ఇంటి స్థలాలు కేటాయించాలని జర్నలిస్టుల తరపున తమ వాదాన్ని వినిపించిన ఎమ్మెల్యే కూనంనేనీ కి టీయూడబ్ల్యూజే ఐజేయు,జర్నలిస్టుల పక్షాన ప్రత్యేక అభినందనలు తెలుపుతూ శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో టియుడబ్ల్యూజే ఐజేయు, సీనియర్ జర్నలిస్టులు ఎమ్మెల్యేను ఘనంగా శాలువాలతో సత్కరించారు.

## ఆరో దశ నిర్మాణ కార్మికులను ఆర్టిజన్లుగా తీసుకోవాలి

■ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డా రవికుమార్ డిమాండ్





**పాల్వంచ మార్చి 29 నవభూమి ప్రతినిధి:** కెటిపిఎస్ అరవ దశలో నిర్మాణ కార్మికులను ఆర్టిజన్లు గా తీసుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డా రవికుమార్ డిమాండ్ చేశారు. శనివారం కేటీపీఎస్ అరవ దశ నిర్మాణంలో పనిచేసిన కార్మికులు చేపట్టిన దీక్ష శిబిరం వద్దకు వెళ్లి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అరవ దశ నిర్మాణంలో తమ ప్రాణాలు పణంగా పెట్టి, పునాది దగ్గర నుండి ఉత్పత్తి జరిగే వరకు పనిచేసిన కార్మికులను నిర్దాక్షిన్యంగా బయటకు వెల్లగొట్టారని, ఆ సందర్భంగా సీఐటీయూ మిగతా కార్మిక సంఘాలతో కలిసి ఆందోళన చేయగా ఏడవ దశ లో వారిని మే యింటెనెన్సు సీఎల్స్ గా తీసుకొంటామని హామీ ఇచ్చారు. కానీ హామీని అమలుచేయకుండా గ్రామసభలు ద్వారా నిర్మాణం తో సంబంధం లేనివారిని తీసుకొని వారికి ఆర్టిజన్లుగా అవకాశం కల్పించారాని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేటీపీఎస్ యాజమాన్యం, ప్రభుత్వం స్పందించి నిర్మాణ కార్మికులుగా పనిచేసి ఉపాది లేక ఇబ్బందులు పడే 418 మందిని బేషరతుగా ఆర్టిజన్లు గా తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలా జరగని పక్షంలో బాధిత కుటుంబాల, కుటుంబ సభ్యులతో సహా కేటీపీఎస్ ను దిగ్బంధిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ పోరాటంలో సీఐటీయూ ముందుండి వారికి సహాయ, సహాకారాలు అందిస్తుందనికార్మికులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పాల్వంచ కార్యదర్శి కాతోజు సత్య, జెన్కో యుఈఈయు అధ్యక్షులు అంకిరెడ్డి నరసింహ రావు, నిర్మాణ కార్మికుల నాయకుడు హాథిరామ్ పాల్గొన్నారు.

## నారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో అన్న ప్రసాదం పంపిణీ







**పాల్వంచ టౌన్ 29 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ పట్టణంలో నారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం ప్రతినెల అమావాస్య రోజున వెయ్యి మందికి అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బస్టాండ్ కనకదుర్గ ఆటో స్టాండ్ , బస్సు కోసం వేచి ఉండే ప్రయాణికులకు, రోజు కూలి పనులకు వచ్చే కూలీలు. ఇతర పనుల నిమిత్తం వచ్చేప్రజలకు వారికి ఇబ్బందులు కలగకుండా అన్నప్రసాదాన్ని సేవా సమితి ఏర్పాట్లు చేశారు. నారాయణ సేవా సమితి మాలే రాజేష్ స్థాపించారు. సమితి స్థాపించి సంవత్సరం కావస్తున్న సందర్భంగా సమితి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి నెల భోజనాలను దాత తాటికొండ సురేష్ సహకారంతో వెయ్యి మందికి వంటకాలు చేసి పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్, కొండ్లె శ్రీనివాస్, తాటికొండ యుగంధర్, ఆరెంజ్ మెడికల్ శ్రీనివాస్, తాళ్లూరి శ్రీనివాస్ కొప్పరపు నాగేష్, దాసరి రాము, గాదంశెట్టి నరసింహారావు, గుండా రజిని, కేశ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**ఎరుపాలెం, నవభూమి, మార్చి 29:** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగాఎర్రుపాలెం తెలుగుదేశంపార్టీ మండల కార్యాలయం లో శనివారం పార్టీ 43వఆవిర్భావ దినోత్సవవేడుకలుఘనంగా నిర్వహించారు.దోమందల సామేలు,గూడూరు వెంకటేశ్వర రెడ్డి,వాసిరెడ్డి శివకుమారి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా నాయకులు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ ఆవశ్యకత గురించి వివరించారు.అప్పటివరకు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజావ్యతిరేక పాలన కు వ్యతిరేకంగా అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల కాలంలోనే అధికారంలోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. పేదవారికి పలు అభివృద్ధి సంక్షేమ కార్య క్రమాలు అమలు చేశారని కొనియాడారు. అదేవిధంగా మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు.అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. జమలా పురం,నారాయణపురం, అయ్యవారిగూడెం, భీమవరం, రేమిడిచర్ల గ్రామాలలోని ఎన్టీఆర్ విగ్రహాల వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి భాస్కరరావు, దేవరకొండ మోహన్రావు, గోసురామారావు, రాజా,గోపి, భాను, నాని, కందుకూరి ప్రభా కర్,రమేష్,వేముల వెంకటేశ్వరరావు, తిరుపతి రావు, అజ్మీరా వెంకటేశ్వర్లు, నందియా,శీలం నాగిరెడ్డి,ఎస్కే లాలు, మస్తాన్, గంగవరపు కృష్ణారావు, వంకాయలపాటి జగన్,కొర్లపాటి శ్రీనివాసరావు,కిషోర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# కొత్తగూడెం ఈద్గాలో నమాజ్ 8.30కు జానిమాజ్‌లు వెంట తెచ్చుకోండి: ఈద్గా కమిటీ



కొత్తగూడెం మార్చి 29 నవభూమి ప్రతినిధి: కొత్తగూడెం ఈద్గాలో ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ ఉదయం 8.30 నిమిషాలకు ఈద్గా కమిటీ శనివారం నిర్ణయించింది. ఎండ తీవ్రత దృశ్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు. తమ తమ జానిమాజ్ లు వెంట తీసుకుని రాగలరని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి, అధ్యక్షులు ఉమర్ ఫారూఖ్ యజ్దని, ఉపాధ్యక్షులు ఎండి. గౌస్ మోహియుద్దీన్, ఉపాధ్యక్షులు మహమ్మద్ అమీర్, కోశాధికారి మహమ్మద్ యూసుఫ్ జనరల్ సెక్రెటరీ సయ్యద్ అన్వర్ అలీ, ఆబిద్ హుస్సేన్, ఈద్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ఎన్‌టిఆర్‌కు నివాళి అర్పించిన అరెం దంపతులు




జూలురుపాడు,మార్చి 29 (నవభూమి ప్రతినిధి)- తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రములో శనివారం తెలుగు దేశం పార్టీ నాయకులు అరెం రామయ్య వరలక్ష్మి దంపతులు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయంగా చారిత్రాత్మక మార్పుకు శ్రీకారం చుట్టిన యుగ పురుషుడు ఎన్ టి ఆర్ అని కీర్తించారు.సమాజంలో అట్టడుగు స్థానంలో వున్న బడుగులను దళిత గిరిజన వర్గాలకు ముఖ్యంగా యువతను అధికార అందలం ఎక్కించి సమాజం లో నూతన శకానికి నాంది పలికారని అన్నారు. ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న తెలంగాణ అభివృద్ధికి ఆయన మార్గ నిర్దేశనం ఎంతైనా అవసరం వుందని అన్నారు.రాబోయే రోజులలో తెలంగాణలో టి డి పి అధికారంలోకి వస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్ట్ రీడిజైన్‌పై విచారణ జరిపాలి

గార్ల, నవభూమి, మార్చి 29: సీతారామ ప్రాజెక్టు రీడిజైన్ లో జరిగిన భారీ అవినీతి, అక్రమాలపై న్యాయ విచారణ జరిపించి, సీతారామ ప్రాజెక్టు ద్వారా ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజక వర్గాలకు సాగు, తాగునీరు ఇవ్వాలని తెలంగాణ విద్యావంతుల వేదిక రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ రాజకీయ పక్షాల నాయకులు డిమాండ్ చేశారు.శనివారం గార్ల అంబేద్కర్ భవన్ లో తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీల నాయకులు మాట్లాడుతూ 2016లో రోళ్లపాడులో శంకుస్థాపన చేసిన సీతారామ ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో ప్రతిపాదిత ప్రాజెక్టు నమూనా మొత్తాన్ని మార్చేసి ఇల్లందు, మహబూబాబాద్..

# 365 ఎకరాల మాగాణి ఉన్న నిత్య కైకర్యానికి ఇబ్బందులే

- భక్తుల విరాళాలతో అన్న సమారాధన
- కందుకూరు శ్రీ మీసాల వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో
- పట్టించుకోని దేవాదాయ శాఖ
- ఆదాయ వ్యయాలపై లెక్కలు చెప్పాలి
- భీమిరెడ్డి పుల్లారెడ్డి





సత్తుపల్లి, నవభూమి, మార్చి 29 : వేంసూర్ మండల పరిధిలోని కందుకూరు గ్రామంలో వెయ్యి సంవత్సరాల క్రితం వెలసిన శ్రీ మీసాల వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నిత్య కైంకర్యాలకు అవస్థలు తప్పడం లేదు. నిత్య కైంకర్యాలకు, భక్తుడు అన్న దానానికి 365 రోజులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఒక అజ్ఞాత భక్తుడు 365 ఎకరాల మాగాణి ( వరి పొలం ) దేవస్థానానికి విరాళంగా ఇచ్చాడు. ఈ వరి పొలం పై వచ్చే ఆదాయంతోనే దీప, దూప, నైవేద్యాలతో పాటు పూజారుల వేతనం, ఆలయ నిర్వహణ, అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించాలని ఆ అజ్ఞాత భక్తుని అభిలాషగా గ్రామస్తులు చెబుతున్నారు. స్వాతంత్రం రాకముందు వరకు ఇవన్నీ సక్రమంగా జరిగాయని గ్రామ పెద్దలు అంటున్నారు. స్వాతంత్రానంతరం ఈ ఆలయ నిర్వహణ దేవాదాయ శాఖ పరిధిలోకి వెళ్ళింది. ఆలయ భూముల ద్వారా వచ్చిన ఆదాయాన్ని ప్రభుత్వ ఖజానా లోకి మళ్లిస్తున్నారు. ప్రస్తుతం ఆలయ పూజారి చనిపోయి సంవత్సర కాలం అవుతున్నా నూతన పూజారిని నియమించలేదన్నారు. తాత్కాలిక పూజారితో పూజా, కంకర్యాలు మమ అనిపిస్తున్నారు. దీనిని గమనించిన రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ మాజీ డైరెక్టర్ భీమిరెడ్డి పుల్లారెడ్డి భక్తుల విరాళాలతో అన్న సమారాధన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రతి శనివారం అన్న సమారాధన కార్యక్రమం జరపనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. వెయ్యి సంవత్సరాల చరిత్ర కలిగి కోట్ల రూపాయల ఆస్తులు ఉన్నప్పటికీ దేవాదాయ శాఖ శ్రీ మీసాల వెంకటేశ్వర స్వామి పట్ల అలక్ష్యం ప్రదర్శిస్తోందని భీమిరెడ్డి ఆరోపించారు. శాశ్వత పూజారిని కూడా కేటాయించలేని దుస్థితిలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో తన ప్రోద్బలంతో రాయల నాగేశ్వరరావు అన్న సమారాధనకు భక్తుల నుంచి విరాళాలు సేకరించడం జరిగిందన్నారు. మొదటిసారి మార్చి 22 శనివారం 70 భక్తులకు అన్న సమారాధన చేశామన్నారు. ఈ శనివారం 250 మంది భక్తులకు అన్న సమారాధన జరిగిందన్నారు. ప్రతి శనివారం ఈ కార్యక్రమాన్ని కొనసాగించేందుకు భక్తులు ముందుకు వస్తున్నారన్నారు. దేవాదాయ శాఖ అధికారులు ఆలయ ఆదాయ వ్యయాలపై గ్రామ సభలో లెక్కలు చెప్పాలన్నారు. ఈ ప్రాంతంలో వరి పొలం కౌలుకి ఇస్తే ఎకరానికి ఎనిమిది నుంచి పది బస్తాలు ధాన్యం వస్తుందన్నారు. ప్రతిరోజు ఇదే స్థాయిలో ఆదాయం వచ్చే దేవాలయానికి సరైన ఆలనా, పాలనా లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గొర్ల సత్యనారాయణ రెడ్డి ఏఎంసి ఉపాధ్యక్షుడు గొర్ల వెంకట అప్పారెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# పడి లేచే కెరటం టిడిపి: వట్టం నారాయణ దొర

- ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు







మణుగూరు మార్చి 29 నవభూమి ప్రతినిధి: మణుగూరు మండలంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ మండల కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ వేడుకలు నియోజవర్గ నాయకులు వట్టం నారాయణ దొర అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావమే ఒక చరిత్ర. ఇది కేవలం అధికారం కోసం ఆవిర్భవించిన పార్టీ కాదు. తెలుగునాట అతిపెద్ద సామాజిక విప్లవానికి నాంది పలికి నాలుగు గోడల మధ్యకే పరిమితం అయిన రాజకీయం తెలుగుదేశం ఆవిర్భావంతో సామాన్యుని ముంగిటకు చేరింది. మదరాసీ పరదాల మాటున మగ్గిపోతున్న తెలుగుజాతి ఔన్నత్యానికి ఎన్టీఆర్ వెలుగును ప్రసాదించారు. చంద్రబాబు హయాంలో ఆ వెలుగు విశ్వవ్యాప్తం అయింది. దేశంలోనే తెలుగుదేశం పార్టీ కి ఒక ప్రత్యేకత వున్నది. దేశ రాజకీయ యవనికపై దశాబ్దాలుగా ప్రస్థానం సాగిస్తున్న అతికొద్ది ప్రాంతీయ పార్టీలలో తెలుగుదేశం ముందువరుసలో వుంది. వర్తమాన రాజకీయాలలో తెలుగుదేశం పార్టీకి ఎదురైనన్ని సవాళ్లు మరే ఇతర పార్టీకి ఎదురుకాలేదు. ఎన్నో సవాళ్లు, ప్రతికూల పరిస్థితులకు తట్టుకొని మనుగడ సాగించడం తెలుగుదేశం పార్టీకే చెల్లింది. అందుకు పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ వేసిన పునాది, చంద్రబాబు దానిని పటిష్టం చేసిన వైనం అందుకు ప్రధాన కారణం. తెలుగునేలపై అతిపెద్ద సైన్యం తెలుగుదేశం పార్టీ స్వంతం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాడ్ అక్ కమిటీ నాయకులు వాసిరెడ్డి చలపతి రావు, మాజీ సర్పంచ్ బచ్చల భారతి, పార్టీ సీనియర్ నాయకులు మల్లీడి లోకేష్, ముసునూరి చంద్రరావు, యు వి రాంబాబు, వెంకట్రావు, యార్లగడ్డ రాజా, కేశవులు, సత్యనారాయణ, అబ్దుల్ నబీ, పూర్ణ, హరికృష్ణ, మల్లికార్జున్, శ్రీను, ముక్కెర రాజేష్, ప్రభాకర్ రావు, సుధాకర్, తాతా రామారావు, కొండబాబు, యాకూబ్, రామారావు, మహిళా నాయకులు కబుర్నిసా బేగం, శ్రీదేవి, శాంత, రమ తెలుగు యువత నాయకులు మానుకొండ ఉమాకర్ నల్లాడి పవన్, బచ్చల సుమేష్, పోశం రాము, గుంటి రాము అన్నగారి అభిమానులు పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వెంకటేశ్వరుని ముత్యాల కవచ అలంకార రూప దర్శనం



**నవభూమి ,ఎర్రుపాలెం,మార్చి 29 :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారు శనివారం ముత్యాల కవచ అలంకార రూపంతో భక్తులకు దర్శన మిచ్చారు.ప్రధానఅర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ,ముఖ్యఅర్చకులు మురళీ మోహన్ శర్మ ల ఆధ్వర్యంలోఘనంగా పంచామృతాలతో సర్వాంగభిషేకం నిర్వ హించారు.స్వామివారికి అమ్మవార్లకు నిత్యకళ్యాణంలో భాగంగా ప్రధాన అర్చకులు ఉప్పలశ్రీనివాస్ శర్మ ఆధ్వర్యం లో కంకణాల ధారణ నిర్వహించారు. మాంగల్య ధారణ,తలంబ్రాలు వేడుక కల్యాణమును అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులకు భక్తీ భావాలను పంచింది. భక్తులు స్వామివారిని అమ్మ వారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు పొంగళ్ళు చేసి స్వామివారికినివేదన సమర్పించారు. ఆలయానికి వచ్చినభక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. శ్రీరామనవమి సందర్భంగా శ్రీ విశ్వవాసునామ సంవత్సర వసంత నవరాత్రి బ్రహ్మోత్సవాలు నేడు ఆదివారం నుండి ప్రారంభమవుతాయని ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ తెలిపారు.30వ తేది ఆదివారం నుండి ఏప్రిల్ ఆరో తేదీ ఆదివారం శ్రీరామనవమివరకు ఆలయంలో శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించబడతాయని తెలిపారు.నేడు ఉగాది నుండి ప్రారంభ మయ్యే స్వామివారి బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క-నందిని దంపతులు, ఆలయఅభివృద్ధి దాతలు,వకుళమాత స్టేడియం నిర్మాణ దాతలు తుళ్లూరు కోటేశ్వరరావు-నిర్మల కుమారి దంపతుల ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల ప్రారంభకార్యక్రమం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈవో కొత్తూరు జగన్మోహన్రావు,సూపర్నెంటెడ్ విజయ కుమారి,సీనియర్ అసిస్టెంట్ సోమయ్య, జూనియర్ అసిస్టెంట్ కృష్ణ ప్రసాద్,వేద పండితులు విజయ కృష్ణ,సాయి అభిలాష్ శర్మ,అర్చకులు ఎం వెంకటరమణ,రాజీవ్ శర్మ,కే రామకృష్ణ శాస్త్రి,ఎం రఘురామకృష్ణ శాస్త్రి,ఆలయసిబ్బందిభక్తులుపాల్గొన్నారు.

## మద్యం షాప్‌లో చోరీ

**చేగుంట మార్చు 30 నవభూమి-**మెదక్ జిల్లా చేగుంట మండలం వడియారం శివారులోని మద్యం షాపులో చోరీ జరిగింది. గత రాత్రి గుర్తుతెలియని దుండగులు మద్యం షాపు షట్టర్ తొలగించి లోనికి చొరబడ్డారు. ఉదయం చోరీ విషయాన్ని గమనించిన స్థానికులు బాధితులకు సమాచారం అందించారు. రూ.50 వేల నగదు, 50 వేల విలువగల మద్యం సీసాలు ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

# మాడవీధుల విస్తరణ భూములు కోల్పోయిన వారికి చెక్కుల పంపిణీ

■ స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు





**భద్రాచలం మార్చి 29 నవభూమి ప్రతినిధి:** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానమును టెంపుల్ సిటీగా పాత పూర్వ వైభవం రావాలని, దేవస్థానం అభివృద్ధి చేయడానికి కావలసిన నిధుల కోసం సీఎం దృష్టికి తీసుకుపోగా వెంటనే నిధులు విడుదల చేశారని అందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు అన్నారు. శనివారం నాడు ఆర్డీవో కార్యాలయంలోని ఆర్డిఓ చాంబర్లో దేవస్థానం మాడవీధుల విస్తరణ కింద భూములు పోయిన కుటుంబాలకు ఏడుగురికి 2 కోట్ల 71 లక్షల 20 వేల 834 రూపాయల చెక్కులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో బి. రాహుల్, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్డీవో దామోదర్ రావు సమక్షంలో ఆ కుటుంబాల వారికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధి చేయడానికి నిధుల కోసం ఖమ్మం జిల్లాకు చెందిన తెలంగాణ మంత్రివర్యులు బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నియోజకవర్గ శాసనసభ్యులు అందరం కలిసి మంత్రుల దృష్టికి తీసుకొని పోయి వారి ద్వారా సీఎం దృష్టికి తీసుకుపోగా వెంటనే భద్రాచలం దేవస్థానం అభివృద్ధి కొరకు మొదటి విడతగా 34 కోట్ల రూపాయలు విడుదల చేశారని, కానీ దేవస్థానం అభివృద్ధికి మాడవీధుల విస్తరణ చేయడానికి అక్కడ నివాసం ఉంటున్న కుటుంబాలను జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో, ఆర్డీవో, తాసిల్దార్ సమిష్టిగా కుటుంబాల వారిని ఒప్పించి దేవస్థానం అభివృద్ధికి సహకరించారని అందుకు ఆ కుటుంబాల వారికి ధన్యవాదాలు తెలుపుతున్నానని, వారి జీవనోపాధి కొరకు షాపింగ్ కాంప్లెక్స్ కొరకు కల్పించాలని కోరగా, తప్పకుండా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి నా తరఫున ప్రయత్నాలు చేస్తానని, దేవస్థానం అభివృద్ధికి సహకరించిన ఆ కుటుంబాల వారికి జీవనోపాధి కల్పించడానికి తప్పనిసరిగా ప్రయత్నిస్తానని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధి చేయడానికి భూ సమస్య ఉండడం వలన చుట్టుపక్కల ఉన్న మాడవీధుల విస్తరణ కోసం భూ సమస్య పరిష్కరించడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోగా ముఖ్యమంత్రివర్యులు వెంటనే స్పందించి నిధులు విడుదల చేశారని, దేవస్థానం అభివృద్ధి కొరకు మాడవీధులలో నివాసం ఉంటున్న కుటుంబాలు కూడా స్పందించి వెంటనే భూమి ఇవ్వడానికి ఒప్పుకోవడంతో సమస్య పరిష్కారమై దేవస్థానం అభివృద్ధికి దోహదపడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, ఏవో గన్య, ఆర్ఐ నరసింహారావు మరియు మాడవీధుల కుటుంబ యజమానులు తదితరులు పాల్గొన్నారు

# మణుగూరులో పట్టుబడ్డ నిషేధిత గంజాయి





**మణుగూరు మార్చి 29 నవభూమి ప్రతినిధి:** మణుగూరు హనుమాన్ టెంపుల్ క్రాస్ రోడ్ వద్ద మణుగూరు ఇంచార్జ్ ఎస్సై రాజ్ కుమార్ మరియు సిబ్బంది పుల్లందాస్ సత్యనారాయణ, రవీందర్, ప్రవీణ్ మణుగూరులో హనుమాన్ టెంపుల్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై అశ్వాపురం వైపు నుండి మణుగూరు మీదుగా నిషేధిత గంజాయి తరలిస్తూ పట్టుబడ్డారు. నిందితుల దగ్గర నుండి 5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని, నిందితులు ఇద్దరు సీలేరు వద్దనున్న నాగులూరు ప్రాంతం నుండి త్రిమూర్తులు అనే వ్యక్తి నుండి గంజాయి కొనుగోలు చేసి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో స్టూడెంట్ లకు ఇతర వ్యక్తులకు అమ్ముదామని బైక్ మీద భద్రాచలం, మణుగూరు, వరంగల్ మీదుగా వెళుతుండగా పట్టుకోవడం జరిగిందని తెలిపారు. నిందితుల వివరాలు భీమిశెట్టి మహేష్



సన్నాఫ్ నేరేడుచర్ల సూర్యాపేట, షేక్ ఉమర్ సన్ ఆఫ్ అంజాద్, నివాస స్థలం ఘట్కేసర్ హైద రాబాద్, త్రిమూర్తులు నివాస స్థలం నాగలూరు, సీలేరు (ప్రస్తుతం పరార్ లో ఉన్నాడు). పట్టుకున్న గంజాయి విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని, పై ఇద్దరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి సిఐ సతీష్ కుమార్ ఇద్దరిని రిమాండ్కు పంపడం జరిగింది తెలిపారు

# జక్కంపూడి విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**తల్లాడ, నవభూమి, మార్చి 29:** తల్లాడ మండలం బిల్లు పాడు గ్రామంలో ప్రభుత్వ పాఠశాల దగ్గర ఏర్పాటు చేసిన మాజీ సొసైటీ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా రాజకీయ జీవితంలో నాకంటూ తోడున్న వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది జక్కంపూడి కృష్ణమూర్తి, నాకు సహచరుడుగా నా కష్టసుఖాలలో తోడుంటూ నా మిత్రుడుగా. విశ్వసనీయత కలిగినటువంటి వ్యక్తి ఈనాడు మనకు దూరం అవటం చాలా బాధాకరం అన్నారు ఈ కార్యక్రమంలో సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, విత్తనాభివృద్ధి చైర్మన్ , పోట్ల నాగేశ్వరరావు, టిడిపి డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, రాష్ట్ర సిపిఎం ప్రధాన కార్యదర్శి పోతినేని సుదర్శన్ రావు, మాజీ ఎమ్మెల్సీ కొండ బాల కోటేశ్వరరావు, తల్లాడ మండల కాంగ్రెస్



అధ్యక్షులు కాపా సుధాకర్, సామినేని రాయప్పారావు, జక్కంపూడి కిషోర్, జక్కంపూడి రాము, మరియు గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు అభిమానులు



ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఎర్రజెండా పోరాటాలతోనే ప్రజా సమస్యల పరిష్కారం: నున్నా నాగేశ్వర రావు



**ఎర్రుపాలెం, నవభూమి, మార్చి 29:** గతంలో అధికారంలో ఉన్న బి ఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర శాసనసభ ఎన్నికల సమయంలో అధికారం పొందడం కోసం ఇచ్చిన 6 గ్యారంటీలకు ఆకర్షితులైన ప్రజలు ఓట్లు వేసి గెలిపించారని గెలిచిన తర్వాత సంక్షేమ పథకాలు అమలు పరచకుండా కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని ఎర్రజెండా పోరాటాలతోనే ప్రజాసమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ నెల అంతా రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ఇంటింటి సర్వే నిర్వహించి వాటి పరిష్కారానికి ధర్నాలు నిర్వహించాలని రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగాస్థానిక సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వ ఇచ్చిన హామీలను అమలు చేయాలని మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహంవద్దనుండితాసిల్దార్ కార్యాలయం వరకు శనివారం నినాదాలతో ప్రదర్శనగా ర్యాలీ నిర్వహించారు.మండల తాసిల్దార్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించి తాసిల్దార్ మన్నెఉష శారదకు సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు.సిపిఎం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో నున్నా నాగేశ్వరావుమాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక వాగ్దానాలు,హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక అమలు పరుస్తానాన్న ఆరు గ్యారెంటీలు అటక ఎక్కించారని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసి ఆరు గ్యారంటీల కార్డులను గ్రామాలలో ఇంటింటికి పంచిపెట్టి పెద్ద ఎత్తున ప్రచారం చేశారని అధికారంలోకి వచ్చాక ప్రజలకి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను దగా చేశారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి15 నెలలు కాలంగడుస్తున్న ఒక్క హామీ కూడా అమలు పరచలేక విఫలమైందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల లో ఇచ్చిన 6 గ్యారంటీలను వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు.రుణమాఫీ సమస్య పరిష్కరించడంలో స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,రాష్ట్ర వ్యవసాయశాఖ జిల్లాకు చెందిన మరొక మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రుణమాఫీ కల్పించడంలో వైఫల్యం చెందారని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా మంత్రులు కలగజేసుకుని అయ్యవారిగూడెం సహకార పరపతి సంఘ రైతులకు 190 మందికి వెంటనే రుణమాఫీ చేయాలని లేని పక్షంలో రైతులను పెద్ద ఎత్తున ఖమ్మం తరలించి డిసిసిపి బ్యాంక్ ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

రెండు లక్షల రైతు రుణమాఫీ పూర్తిగా అమరపరచలేదని అన్నారు.భట్టి విక్రమార్క నియోజకవర్గంలో స్థానికంగా అనేక సమస్యలతో ప్రజల కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసేవరకు ప్రజల పక్షాన పోరాటాలు తప్పవని భవిష్యత్తులో ప్రజలను పెద్ద ఎత్తున సమకూర్చి మిల్టన్ పోరాటాల నిర్వహిస్తామని హెచ్చరించారు.తాసిల్దార్ ఉషా శారద అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంద చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, జిల్లాకమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య,మండల కమిటీ సభ్యులు రామిశెట్టి సురేష్,ఆంగోతు వెంకటేశ్వర్లు,సగ్గుర్తి సంజీవరావు, నల్లమోతు హనుమంతరావు,దూదిగం బసవయ్య,గామాసు జోగయ్య,షేక్ నాగుల్ మీరా,మేడగాని తిరుపతిరావు, షేక్ లాలా,గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు, కిషోర్ గురవయ్య,కూడెల్లి నాగేశ్వరరావు, మందడపు ప్రభాకర్,రామాల మోక్షా నందం,గౌర్రాజు రాములు,షేక్ ఫకీర్,కోటి సుబ్బారెడ్డి,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దిర్సం పల్లి తండాలో పౌర హక్కుల దినోత్సవం

**పరిగి,మార్చి 29 (నవభూమి)** వికారాబాద్ జిల్లా, దోమ మండలం దిర్సం పల్లి తండా లో శనివారం నాడు పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ హాస్టల్ వార్డెన్, ఆర్ ఐ రామచంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకట్ నర్సింలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది

# ఒక్కరోజులో 3.25 లక్షల టన్నుల బొగ్గు రవాణా

■ సింగరేణి చరిత్రలో శుక్రవారం ఆల్ టైం రికార్డ్

■ ఉద్యోగులకు అభినందనలు తెలిపిన సీఎండీ బలరామ్



**కొత్తగూడెం మార్చి 29 నవభూమి ప్రతినిధి:** సింగరేణి చరిత్రలో శుక్రవారం బొగ్గు రవాణాలో ఆల్ టైం రికార్డు నమోదయింది. మూడు షిఫ్టులలో కలిపి సింగరేణి మొత్తం మీద 3,25,243 టన్నుల బొగ్గును వినియోగదారులకు రవాణా చేశారు. దీనిలో రైల్వే రేకుల ద్వారా గత ఏడాదితో పోల్చితే అత్యధికంగా బొగ్గు రవాణా చేయటం కూడా మరో ఆల్ టైం రికార్డే!

ఈ సందర్భంగా సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్ హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి శనివారం ఉదయం డైరెక్టర్లు, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో సమావేశం నిర్వహించి తన అభినందనలు తెలియజేశారు. అందరూ సమష్టిగా కృషి చేయడం వల్లనే ఈ అరుదైన రికార్డు సాధ్యమైందనీ, ఇదే ఒరవడితో వర్షాకాలం వరకు అత్యధిక బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించాలని తద్వారా విద్యుత్ డిమాండ్ కు తగినంత బొగ్గును థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేయాలన్నారు. రానున్న మూడు నెలల కాలంలో ఇదే విధంగా పని చేస్తూ వచ్చే ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 76 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధనకు గట్టి పునాది వేయాలని సూచించారు. దేశంలో విద్యుత్ డిమాండ్ గరిష్ట స్థాయికి చేరుతున్నప్పటికీ నిరంతరాయంగా విద్యుత్ సరఫరాకు వీలుగా మన రాష్ట్రంతోపాటు మనతో ఇంధన సరఫరా ఒప్పందం ఉన్న అన్ని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు ప్రణాళికాబద్ధంగా సరిపడా బొగ్గును సరఫరా చేయగలిగామన్నారు. దీంతో గతంలో ఎన్నడూ లేనంతగా థర్మల్ విద్యుత్ కేంద్రాల వద్ద 7.24 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని గుర్తుచేశారు. రానున్న రోజుల్లోనూ ఇదే విధంగా అన్ని థర్మల్ కేంద్రాలకు సమృద్ధిగా బొగ్గు సరఫరా చేయడానికి సమష్టిగా కృషి చేయాలన్నారు.

శుక్రవారం అత్యధికంగా బొగ్గు రవాణా జరగడంలో సంస్థ డైరెక్టర్లు, జనరల్ మేనేజర్లు, అన్ని గనులు, సి.హెచ్.పి.ల అధికారులు, ఉద్యోగులు, కార్మికులు సమష్టిగా కృషి చేసి మంచి ఫలితాలు సాధించారని ఆయన అభినందించారు. కొత్తగూడెం నుంచి ఎక్కువ పరిమాణంలో బొగ్గు సరఫరా చేయడం పై ఆ ఏరియా ఉద్యోగులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కొత్తగూడెం వీకే ఓపెన్ కాస్ట్ కు పర్యావరణ అనుమతులు: ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కొత్తగూడెం వెంకటేశ్ ఖని( వీకే) ఓపెన్ కాస్ట్ కు పూర్తిస్థాయి పర్యావరణ అనుమతులు లభించాయన్నారు. ఈ మేరకు ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన ఎన్విరాన్మెంట్ అప్రైజల్ కమిటీ సమావేశంలో అనుమతులు లభించినట్లు వెల్లడించారు. వీకే ఓపెన్ కాస్ట్ ను అతి త్వరలో ప్రారంభించుకోబోతున్నామని, అనతి కాలంలోనే రొంపేడు ఓపెన్ కాస్టు (ఇల్లందు) గనికి కూడా అనుమతులు రానున్నాయని, కనుక వచ్చే ఏడాది నిర్దేశిత 76 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడానికి సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం),ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు (పా, పి అండ్ పి), ఈడీ (కోల్ మూమెంట్) ఎస్ డి ఎం.సుభానీ, జీఎం(సీపీపీ) మనోహర్, జీఎం(మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖరరావు, అన్ని ఏరియాల జీఎంలు పాల్గొన్నారు.

# శ్రీరామ నవమి కళ్యాణం, పట్టాభిషేకం ఏర్పాట్లు

■ పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్





**భద్రాచలం మార్చి 29 నవభూమి ప్రతినిధి:** వచ్చే నెల ఆరవ తారీఖు నాడు జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకంనకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వచ్చే అవకాశం ఉన్నందున దానికి తగినట్లు ఏర్పాట్లు చేస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శనివారం నాడు భద్రాచలంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం జరిగే మిథిలా స్టేడియంలో సీఎంతో పాటు వివిఐపీలు, వీఐపీలు సౌకర్యంగా కూర్చుని కళ్యాణం తిలకించడానికి జరుగు ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణం తిలకించడానికి 250 మంది వివిఐపీలు, 500 మంది వీఐపీలు మరియు సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్లు, హైకోర్టు, సుప్రీం కోర్ట్ జడ్జిలు వారి కుటుంబాలతో వచ్చే అవకాశం ఉన్నందున వారి హోదాలకు తగ్గట్టు కూర్చోవడానికి సీట్లు అమర్చాలని అన్నారు. అలాగే భక్తులకు కూడా ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని, వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని అందరికీ చల్లని గాలి వీచే విధంగా ఫాగ్ ఏర్పాటు చేస్తున్నామని, కళ్యాణం తిలకించడానికి వచ్చే భక్తులు స్వామివారి కళ్యాణాన్ని కనులారా చూసి దర్శనము చేసుకొని సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరాలని, కళ్యాణం కాగానే భక్తులు స్వామివారి తలంబ్రాల కోసం భక్తులు ఎవరు ఎగబడవద్దని, అందరికీ తలంబ్రాలు, ప్రసాదాలు దొరికే విధంగా అన్ని ఏర్పాట్లు చేశామని, భక్తులందరికీ మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు గ్యాలరీలోనే అందించడానికి సిబ్బందిని నియమించామని, భక్తులందరూ అధికారులందరికీ సహకారం అందించి స్వామివారి కళ్యాణాన్ని తిలకించాలని అన్నారు. ఐటీడీఏ ప్రాంగణంలో గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు చూపరులకు కనువిందు చేసేలా మ్యూజియంను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ సారాజ్యంలో ముస్తాబు చేస్తున్నారని, ఆ మ్యూజియం కూడా సీఎం చేత ప్రారంభం చేయిస్తున్నామని, కళ్యాణం తిలకించడానికి వచ్చే భక్తులు తప్పనిసరిగా గిరిజన సాంప్రదాయాలకు సంబంధించిన మ్యూజియంను సందర్శించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్డీవో దామోదర్ రావు, దేవస్థానం ఈవో రవీందర్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ బ్రహ్మయ్య, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్, ఏ ఈ రవి, తాసిల్దార్ శ్రీనివాస్, ఏవో గన్యా, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి: ఏసీపీ కిషన్

**చేవెళ్ల, మార్చి 29 నవభూమి :** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని దామరగిద్ద మున్సిపాలిటీ వార్డులో శనివారం ఏసిపి కిషన్,సీఐ భూపాల్ శ్రీధర్ లు 6వ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఏసీపీ కిషన్ సీఐ శ్రీధర్ భూపాల్ మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు.పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. దామరగిద్ద మాజీ సర్పంచ్ వెంకటేశం గుప్త ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆగిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, మర్పల్లి క్రిష్ణారెడ్డి. చేవెళ్ల బీజేపీ మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్ రెడ్డి. యువనాయకుడు డాక్టర్ వైభవరెడ్డి, ఊరెళ్ళ మాజీ సర్పంచ్ జహంగీర్ శేఖర్, అనిల్ పాల్గొన్నారు

# ఐఏఎస్‌లను తయారు చేసేది మీలాంటి అధ్యాపకులే!

- ■ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కెఎస్ రామారావు
- ■ ప్రభుత్వ జూనియర్ అధ్యాపకులతో ఘనంగా ఆత్మీయ కరచాలనం

**ఖమ్మం మార్చి 29 నవభూమి ప్రతినిధి:** ఐఏఎస్ అధికారులు, ఇతర అన్ని శాఖల ఉన్నతాధికారులు జూనియర్ కళాశాలల అధ్యాపకుల మార్గదర్శనంలో తయారైన వారే నని, అంతటి ఉన్నతమైన స్థానంలో ఉన్న మీ కంటే గొప్ప వారు ఎవరుంటారని ప్రభుత్వ జూనియర్ కళాశాలల అధ్యాపకులను ఉద్దేశించి అన్నారు ప్రిన్సిపాల్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె ఎస్ రామారావు. ఖమ్మం జిల్లాలో నూతనంగా విధుల్లో చేరిన ప్రభుత్వ జూనియర్ కళాశాలల అధ్యాపకులతో ఆత్మీయ కరచాలనం శనివారం సాయంత్రం స్థానిక నయా బజార్ జూనియర్ కళాశాల ఆవరణలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కెఎస్ రామారావు మాట్లాడుతూ అధ్యాపకుల మార్గదర్శనంలో తయారైన ఉన్నతాధికారులు అధ్యాపకుల సమస్యలను పరిష్కరించడంలో చొరవ చూపాలని కోరారు. సమాజ నిర్దేశకులను తయారు చేసే అధ్యాపకులపై కొందరు పెత్తనం చేసే అధికారులు ఉండటం బాధాకరం అని కెఎస్ రామారావు ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు ఉన్నతాధికారుల అతిజోక్యం, తప్పిదాల మూలంగానే సంఘాల ఏర్పాటు అవసరం అవుతుందని, వ్యక్తుల కంటే సంఘం గొప్పదని, అందువలన సంఘం పటిష్టత కోసం ప్రతి ఒక్కరూ ఒక్కతాటిపై ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యాపకులు అందరినీ జిజెఎల్ఏ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యాపకులు అందరూ తమను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ సంఘం జిల్లా అధ్యక్షులు వాసిరెడ్డి శ్రీనివాస్, జిజెఎల్ఏ స్టేట్ సెక్రటరీ ఏఏవి ప్రసాద్, జిల్లా అధ్యక్షులు డి. ప్రమీల, కార్యదర్శి బి. నాగేశ్వరరావు, కోశాధికారి జి.లలిత, ఉపాధ్యక్షులు జయప్రకాష్, మహిళా సెక్రటరీ చంద్రకళ,



కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమారి తదితరులు పాల్గొన్నారు










## పెరుగుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని
# మున్సిపల్ కార్మికులకు పని గంటలు తగ్గించాలి

- ■ ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్





**కుత్బుల్లాపూర్ - మార్చి 29:(నవభూమి ప్రతినిధి)** ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈ రోజు ఉదయం ఐదు గంటలకు పెరుగుతున్న ఎండను దృష్టిలో పెట్టుకొని తీసుకోవలసిన జాగ్రత్తలు, వడ దెబ్బ తగలకుండా, ఆరోగ్య పరమైన సూచనలపై నిజాంపేట్ వార్డు కార్యాలయం వద్ద సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అథితి గా ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్ హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ చాలి, చాలని జీతాలతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్న మున్సిపల్ సిబ్బందికి ఎండలు పెరుగుతున్న సందర్భంలో పని గంటలు తగ్గించాల్సింది పోయి అదనపు గంటలు చేయాలనీ అధికారులు చెప్పడం పై వారు మండిపడ్డారు.ఎండ కాలం మున్సిపల్ కార్మికులకు తరుచుగా ఉచిత వైద్య శిబిరాలు పెట్టి వైద్యం చేయాలనీ వారు కోరారు. అలాగే మున్సిపల్ కార్మికులు ధరించే దుస్తువులు, చెప్పులు, చీపుర్లు, టోపీలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. గతంలో గ్రామపంచాయతిగా ఉన్నపుడు ట్రాక్టర్లతో చెత్త సేకరించే వారు అని, మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పడిన తరువాత చెత్త సేకరించడం ప్రైవేట్ వ్యక్తుల చేతిలోకి పోవడం వల్ల అది ఒక మాఫీయగా తయారైయింది అని, అలాగే ఉదయం షాపుల వద్ద డబ్బులు వసూలు చేయడం ప్రైవేట్ కాంట్రాక్టు వ్యక్తులకు ఇవ్వడం వల్ల షాపుల వద్ద వసూలు కూడా మాపియాగా మారుతుంది అని అన్నారు. పెద్ద, పెద్ద వెంచర్లు, అపార్ట్మెంట్ పర్మిషన్లు లేకుండా నిర్మిస్తున్న చూస్తూ ఊరుకుంటున్న మున్సిపల్ అధికారులు చిన్న, చిన్న షాపులు, తోపుడు బండ్ల వద్ద ఇరువై రూపాయలు, ముప్పై రూపాయలు వసూలు చేస్తున్నారు అని సిబ్బంది అంటున్నారు అని, ఆలా చేయడం సిగ్గుచేటు అని అన్నారు. ఇదే విధంగా మున్సిపల్ అధికారులు కార్మికులను ఇబ్బంది పెడితే పెద్ద ఎత్తున మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తాము అని హేచ్చరించారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ మున్సిపల్ నాయకులు దుర్గయ్య, నర్సమ్మ, భాగ్యమ్మ, యాదమ్మ, లక్ష్మి, అమృతమ్మ, సూపర్వైజర్ జీతయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైతన్య యాత్ర

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 29 మార్చి-** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైతన్య యాత్ర, తెలంగాణ రాష్ట్రం మొత్తం 33 జిల్లాలు తిరుగుతూ, రంగారెడ్డి జిల్లా, గ్రేటర్ హైదరాబాదులో ప్లీనరీ ఏర్పాటు, సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చైతన్య యాత్రను ప్రారంభించాము, ఉద్యమ సమయంలో, అనేక రకాల కష్టనష్టాలను భరించి, ఉద్యమంలో తమ గొంతు ఎత్తి మాట్లాడి ప్రాణాలకు తెగించి ఉద్యమం లో పాల్గొన్న మాకు ప్రభుత్వం, సకల సౌకర్యాలను కలిగించాలని డిమాండ్ చేస్తున్నాం ఈ విషయం మొత్తం కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీ విన్నవించే వరకు పోరాట యాత్ర చేస్తూనే ఉంటాము అని భాను ప్రకాష్ రెడ్డి ఎల్బీనగర్ పురం కన్వీనర్ తెలియజేశారు మా డిమాండ్లు ముఖ్యంగా 250 గజాల స్థలం 25 వేల పింఛన్ ఉద్యమకారుల కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ ఏప్రిల్ 21 సోమవారం రోజున ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జిహెచ్ఎంసి ఫంక్షన్ హాల్ సీతాఫల్మండి సికింద్రాబాద్లో నిర్వహణ, కమిటీ ఏర్పాటు చేసి ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ టి యు ఎఫ్, కొనతం యాదగిరి రెడ్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్ గౌడ్, మారోజు రామాచారి, బీరెల్ల వెంకట్రెడ్డి, కంచర్ల శేఖర్, వీరస్వామి, శ్యామల బాబూలాల్, జ్యోతి రెడ్డి, దయానంద్, రాంబాబు ముదిరాజ్, మల్లు అనిల్ కుమార్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు